# ఐసీఆర్‌తో మారుమూల ప్రాంతాలకు 4జీ సేవలు




### భారత్- అమెరికా మధ్య ఒప్పందం

- ప్రస్తుత కాలంలో అత్యంత సంక్లిష్టంగా మారిన అంత



ర్జాతీయ సైబర్ నేరాల దర్యాప్తునకు సంబంధించి మరింత సులభతరం చేయడానికి భారత్-అమెరికా మధ్య కీలక పరస్పర అవగాహన ఒప్పందం(ఎంవోయూ) కుదిరింది.
- ఈ ఎంవోయూపై అమెరికాలో భారత రాయబారి వినయ్ క్వాత్రా, యూఎస్ హోం ల్యాండ్ సెక్యూరిటీ ఇన్వెస్టిగేషన్స్ తాత్కాలిక డిప్యూటీ సెక్రటరీ క్రిస్టీ కనెగలో సంతకాలు చేశారు.
- భారత్, అమెరికాలు గత కొన్నేళ్లుగా భద్రతకు సంబంధించి సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. ముఖ్యంగా ఉగ్రవాదం, హింసాత్మక తీవ్రవాదం, టెర్రర్ ఫైనాన్సింగ్, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, వ్యవస్థీకృత నేరాలు, మానవ అక్రమ రవాణా, అక్రమ వలసలు, మనీ లాండరింగ్ వంటి నేరాలతో సతమతం అవుతున్నాయి. ఈ ఎంవోయూతో సైబర్ నేరాల దర్యాప్తుతో పాటు వీటన్నింటినీ సమర్థవంతంగా ఎదుర్కోవడానికి, పరస్పరం సహకరించుకోవడానికి ఉపయోగపడుతుంది.
- ఈ ఒప్పందంలో భాగంగా హోం మంత్రిత్వ శాఖకు చెందిన ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ (ఐసీసీసీ), అమెరికాలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోంల్యాండ్ సెక్యూరిటీతో పాటు ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్, హోంల్యాండ్ సెక్యూరిటీ ఇన్వెస్టిగేషన్స్ సైబర్ క్రైం సెంటర్స్ పరస్పరం సహకరించుకోనున్నాయి.
- సైబర్ నేరాలను మరింత సమర్థవంతంగా దర్యాప్తు చేసేందుకు ఈ అవగాహనా ఒప్పందం ఉపయోగపడనుంది.
- సైబర్ థ్రెట్ ఇంటెలిజెన్స్, క్రిమినల్ ఇన్వెస్టిగేషన్‌లో డిజటల్ ఫోరెన్సిక్‌ను గతంలో కంటే మరింత ఎక్కువగా వాడుకోవడానికి, శిక్షణ ఇవ్వడానికి ఈ ఒప్పందం ఉపయోగపడుతుంది.

### 20 రోజుల్లో వెయ్యిసార్లు విస్ఫోటనం

- ఇండోనేసియాలో మౌంట్ ఇబు(Mount Ibu) అగ్ని



పర్వతం ఒక్క జనవరి నెలలోనే వెయ్యి సార్లకు పైగా విస్ఫోటనం చెందింది. ఇది కేవలం ఆదివారం నాడు (20.01.2025) 17 సార్లు విస్ఫోటనం చెందింది.
- ఇండోనేసియాలోని ఉత్తర మలుకు ప్రావిన్స్‌లోని హల్మహేరా ద్వీపానికి వాయవ్య తీరంలో ఉంది. ఇదొక క్రియాశీలక అగ్నిపర్వతం(active stratovolcano).

### హురున్ గ్లోబల్ ఇండియన్స్ లిస్ట్

- హురున్ గ్లోబల్ ఇండియన్స్ లిస్ట్-2024 పేరుతో ప్రపంచంలో భారతీయ సంతతి వ్యక్తుల ఆధ్వర్యంలో నడుస్తున్న అగ్రగామి 200 కంపెనీల జాబితాను తొలిసారి హెచ్‌ఎస్‌బీసీ విడుదల చేసింది. 2024, నవంబరు 29 నాటికి ఆయా కంపెనీల మార్కెట్ స్థాయిలను ప్రకారం హెచ్‌ఎస్‌బీసీ హురున్
ఈ ర్యాంకుల జాబితాను రూపొందించింది.
- ఈ 200 సంస్థలకు 226 మంది సీఈఓలు, ఎండీలు, వ్యవస్థాపకులు ఉన్నారు. వీరంతా భారత్ వెలుపల ఉన్న భారతీయ సంతతి వ్యక్తులే.
- కనీసం 1 బిలియన్ డాలర్ల (రూ.8600 కోట్లకు పైగా) మార్కెట్ విలువ ఉన్న కంపెనీలను ఇందుకు పరిగణనలోకి తీసుకుంది.
- ఈ కంపెనీలన్నిటి మార్కెట్ విలువ కలిపితే 10 లక్షల కోట్ల డాలర్ల వరకు ఉంది.

**జాబితాలో తొలి పది స్థానాలు**

1. మైక్రోసాఫ్ట్ ఛైర్మన్, సీఈఓ సత్య నాదెళ్ల
2. ఆల్ఫాబెట్ సీఈవో సుందర్ పిచాయ్
3. యూట్యూబ్ సీఈవో నీల్ మోహన్
4. గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్
5. అడోబ్ సీఈఓ శంతను నారాయణ్
6. లిండే సీఈఓ సంజీవ్ లాబా
7. నోవార్టిస్ సీఈఓ వసంత్ నరసింహన్
8. ఐబీఎం సీఈఓ అరవింద్ కృష్ణ
9. హనీవెల్ ఇంటర్నేషనల్ సీఈఓ విమల్ కపూర్
10. స్ట్రైకర్ సీఈఓ కెవ్న్ లోబో

**జాబితాలో మహిళలు**

- నేహా నర్ఖేడే (కాన్‌ఫ్లూయెంట్), అంజలి సూద్ (టుబి), యామినీ రంగన్ (హబ్‌స్పాట్), లీనా నాయర్ (ఛానల్ గ్లోబల్ సీఈఓ), రేవతి అద్వైతి(ఫ్లెక్స్) వీళ్ళతోపాటు ఇంకా ఏడుగురు ఉన్నారు.
- జాబితాలో అత్యంత పిన్న వయస్కునిగా కమ్యూర్ సహ వ్యవస్థాపకుడు, సీఈఓ తనయ్ టాండన్(27 ఏళ్లు) నిలిచారు.
- జాబితాలోని మొత్తం విలువలో అగ్రగామి 10 మంది నిర్వహిస్తున్న కంపెనీల వాటానే 73 శాతంగా ఉంది.
- జాబితాలోని వారిలో 57% మంది తొలి తరం ఔత్సాహిక పారిశ్రామికవేత్తలే. మిగిలిన వారు వృత్తినిపుణులు, వారసులు.
- మొత్తం జాబితాలో 62% మంది భారతదేశంలో అండర్ గ్రాడ్యుయేషన్ చదివిన వారే. 77% మంది అమెరికాలో పీజీ చేశారు. అండర్‌గ్రాడ్యుయేషన్‌లో ఐఐటీ మద్రాస్ నుంచి 14 మంది ఉండగా.. పోస్ట్ గ్రాడ్యుయేషన్ విషయంలో స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలో చదివినవారు 20 మంది ఉన్నారు.

### స్కాట్ మిషన్

- భారతీయ అంతరిక్ష స్టార్టప్ దిగంతరా తన మిషన్ SCOT(స్పేస్ కెమెరా ఫర్ ఆబ్జెక్ట్ ట్రాకింగ్) విజయవంతమైనందుకు ప్రధాన మంత్రి ప్రశంసించారు.
- స్కాట్ మిషన్ ప్రధాన లక్ష్యం: జాతీయ భద్రతను, కచ్చితత్వంతో అంతరిక్ష కార్యకలాపాలను ట్రాకింగ్ చేస్తూ భవిష్యత్తులో మెరుగుపరచడం.
- దీన్ని SpaceX కి చెందిన ట్రాన్స్‌పోర్టర్-12 రాకెట్ ద్వారా సన్ సింక్రనస్ ఆర్బిట్‌లో ప్రవేశపెట్టారు.
- దీన్ని భూ దిగువ కక్ష్యలో (LEO) 5 సెంటీమీటర్ల చిన్న రెసిడెంట్ స్పేస్ ఆబ్జెక్ట్‌లను (RSOలు) కచ్చితత్వంతో, రీవిజిట్ రేట్స్‌తో ట్రాక్ చేసేందుకు రూపొందించారు.
- అంతరిక్ష కార్యకలాపాలను పర్యవేక్షించేందుకు దిగంతర స్పేస్ స్టార్టప్ ప్రయోగించిన ఈ SCOT (స్పేస్ కెమెరా ఫర్ ఆబ్జెక్ట్ ట్రాకింగ్) మిషన్ మొదటిది, ప్రపంచంలో మొదటి వాణిజ్య స్పేస్ సిచ్యుయేషనల్ అవేర్‌నెస్ (SSA) ఉపగ్రహం.
- ఈ మిషన్‌కు ఆదిత్య బిర్లా వెంచర్స్, SIDBI మద్దతునిచ్చాయి.

### ఇంట్రా సర్కిల్ రోమింగ్ సర్వీస్‌ను ప్రారంభం

- గ్రామీణ ప్రాంతాల్లో మొబైల్ సిగ్నల్స్ సరిగ్గా అందవు. మనం వాడే నెట్‌వర్క్ కాకుండా వేరే నెట్‌వర్క్ సిగ్నల్ ఉన్నా వినియోగించుకోలేని పరిస్థితి. ఈ సమస్యకు పరిష్కారంగా ఇంట్రా సర్కిల్ రోమింగ్ (ఐసీఆర్) సర్వీస్‌ను కేంద్ర టెలికం శాఖ ప్రారంభించింది.
- గ్రామీణ ప్రాంతాల్లో మొబైల్ నెట్‌వర్క్‌ను విస్తరించేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన డిజిటల్ భారత్ నిధి(డీబీఎన్) కార్యక్రమంలో భాగంగా 35 వేల గ్రామాలకు మొబైల్ నెట్‌వర్క్ ఉండేలా 27 వేల మొబైల్ టవర్లను ఏర్పాటు చేస్తుంది. టెలికం యాక్ట్-2023 కింద భారత ప్రభుత్వం ఈ డీబీఎన్‌ను ఏర్పాటు చేసింది.
- ఇప్పటివరకు డీబీఎన్ నిధులతో ఏ కంపెనీ అయితే టవర్‌ను ఏర్పాటు చేస్తుందో ఆ కంపెనీ వినియోగదారులకు మాత్రమే సిగ్నల్ అందేది. ఈ ఐసీఆర్ ద్వారా డీబీఎన్ నిధులతో ఏర్పాటైన టవర్లను బీఎస్ఎన్ఎల్, జియో, ఎయిర్‌టెల్ నెట్‌వర్క్ వినియోగదారులందరికీ మారుమూల ప్రాంతాల్లోనూ 4జీ సేవలు అందుతాయి.
- డీబీఎన్ టవర్ల పరిధిలో మనం వాడే నెట్‌వర్క్ సిగ్నల్ లేకపోతే మన ఫోన్ ఆటోమెటిక్‌గా అక్కడ ఉండే నెట్‌వర్క్‌కు మారిపోయే సదుపాయం కూడా రానుంది.

### గల్ఫ్ ఆఫ్ మెక్సికో ఇక పై గల్ఫ్ ఆఫ్ అమెరికా

- 47వ అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపట్టిన తొలిరోజే గల్ఫ్ ఆఫ్ మెక్సికో పేరును గల్ఫ్ ఆఫ్ అమెరికాగా మారుస్తూ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌ను జారీ చేశారు.

**గల్ఫ్ ఆఫ్ మెక్సికో అమెరికాకు చాలా కీలకం**

- అమెరికా ఆర్థిక వ్యవస్థకు గల్ఫ్ ఆఫ్ మెక్సికో కీలకం.
- గల్ఫ్ ఆఫ్ మెక్సికో ప్రాంతంలో అమెరికాలో వినియోగించే సగానికి పైగా శుద్ధి చేసే గ్యాస్ తయారీ కేంద్రాలు ఉన్నాయి.
- అమెరికాలో వినియోగించే 40 శాతం మత్స్య సంపద ఇక్కడే దొరుకుతుంది.
- ఇది ప్రపంచంలో అతిపెద్ద గల్ఫ్, 9వ అతిపెద్ద జల వనరు.
- గల్ఫ్ ఆఫ్ మెక్సికో 16 లక్షల చదరపు కిలోమీటర్లు విస్తరించి ఉంది. ఇది అట్లాంటిక్ మహా సముద్రం, కరేబియన్ సముద్రం, తూర్పు మెక్సికో, ఆగ్నేయ అమెరికా, పశ్చిమ క్యూబా మధ్య ఉన్న ఒక సముద్ర ప్రాంతం.
- దీని చుట్టూ మెక్సికోకు చెందిన ఐదు రాష్ట్రాలు: టమౌలిపస్, వెరక్రుజ్, టబస్కో, కాంపెచే, యుక్తాన్.
- సముద్రంలో చమురు ఉత్పత్తి చేసే క్షేత్రాల్లో ప్రపంచంలో అతి పెద్దది గల్ఫ్ ఆఫ్ మెక్సికో. అమెరికా ముడి చమురు ఉత్పత్తిలో 14 శాతం, 5 శాతం సహజవాయువు ఉత్పత్తి ఇక్కడ నుంచే జరుగుతుంది.




- గల్ఫ్ ఆఫ్ మెక్సికోకు సంబంధించి అమెరికా-మెక్సికో, అమెరికా- క్యూబా, మెక్సికో- క్యూబా మధ్య సముద్ర సరిహద్దులకు సంబంధించి ఐక్యరాజ్యసమితి వంటి అంతర్జాతీయ సంస్థల సమక్షంలో కొన్ని ఒప్పందాలు జరిగాయి.
- గల్ఫ్ ఆఫ్ మెక్సికోలోకి ప్రవహించే రెండు ప్రధాన నదులు; మిసిసిపి, రియో గ్రాండే

**గల్ఫ్ ఆఫ్ మెక్సికో పేరు ఎలా వచ్చింది?**

- తొలిసారి ఈ పేరును 16వ శతాబ్దంలో స్పెయిన్‌కు చెందిన అన్వేషకులు యూరోపియన్ మ్యాపుల్లో పేర్కొన్నారు.
- 1580లో బ్రిటిష్ అన్వేషకుడు ఫ్రాన్సిస్ డ్రేక్, మ్యాపుల చిత్రకారుడు బాప్టిస్ట్ బొయోజియో తన మ్యాపుల్లో గల్ఫ్ ఆఫ్ మెక్సికోగా గుర్తించారు.

**మల్లవరపు బాలలత**
సివిల్స్ ఫ్యాకల్టీ
సీఎస్‌బీ ఐఏఎస్ అకాడమీ,
హైదరాబాద్



## విద్య, ఉద్యోగ సమాచారం

### సీఐఎస్ఎఫ్‌లో...

**సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్‌లో కానిస్టేబుల్/డ్రైవర్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 1124
- పోస్టులు: కానిస్టేబుల్/డ్రైవర్, కానిస్టేబుల్ (డ్రైవర్ కమ్ ఆపరేటర్)
- అర్హతలు: పదోతరగతి లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణత. హెవీ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్, ఎల్ఎంవీ, మోటార్ సైకిల్ విత్ గేర్ ఉండాలి. నిర్దేశిత శారీరక ప్రమాణాలు కలిగి ఉండాలి.
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: మార్చి 4
- వెబ్‌సైట్: https://cisfrectt.cisf.gov.in

### సీఎస్ఐఆర్-సీఎల్ఆర్ఐలో...

**సీఎస్ఐఆర్-సెంట్రల్ లెదర్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (సీఎల్ఆర్ఐ)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 22
- పోస్టులు: గ్రేడ్-3 టెక్నికల్ అసిస్టెంట్
- అర్హతలు, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: మార్చి 1
- వెబ్‌సైట్: https://www.clri.org

### ఎన్ఐఐఎస్‌టీలో...

**సీఎస్ఐఆర్-నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఇంటర్ డిసిప్లినరీ సైన్స్ అండ్ టెక్నాలజీ (ఎన్ఐఐఎస్‌టీ)లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 20
- పోస్టులు: టెక్నికల్ అసిస్టెంట్, టెక్నీషియన్, జూనియర్ స్టెనోగ్రాఫర్, జూనియర్ హిందీ ట్రాన్స్‌లేటర్ తదితరాలు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: మార్చి 3
- వెబ్‌సైట్: www.niist.res.in

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్ : జనరల్ స్టడీస్, జాగ్రఫీ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

---

**గ్రూప్స్ ప్రత్యేకం**

**పాలిటీ**

# తడోబా-అంధారి టైగర్ రిజర్వ్ ఏ రాష్ట్రంలో ఉంది?



1. డెలాయిట్ ప్రకారం ఫైనాన్షియల్ ఇయర్ 25లో భారత ఆర్థిక వ్యవస్థకు అంచనా వేసిన వృద్ధి రేటు ఎంత?
1) 6.5-6.8 శాతం
2) 6.0-6.2 శాతం
3) 7.5-7.8 శాతం
4) 7.0-7.3 శాతం
2. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు డెత్ కమ్ రిటైర్మెంట్ గ్రాట్యుటీ గరిష్ఠ పరిమితిని 25 శాతం పెంచాలని హర్యానా ప్రభుత్వం నిర్ణయించింది. దాని గరిష్ఠ పరిమితి ఎంత?
1) రూ.15 లక్షలు 2) రూ.20 లక్షలు
3) రూ.22 లక్షలు 4) రూ.25 లక్షలు
3. 2025, జనవరి నుంచి 2026, జనవరి వరకు స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్‌కు ఏ సంస్థ 'గ్రేట్ ప్లేస్ టు వర్క్' సర్టిఫికేషన్‌ను అందించింది?
1) నేషనల్ ప్రొడక్టివిటీ కౌన్సిల్
2) మినిస్ట్రీ ఆఫ్ స్టీల్
3) గ్రేట్ ప్లేస్ టు వర్క్ ఇన్‌స్టిట్యూట్, ఇండియా
4) వరల్డ్ స్టీల్ అసోసియేషన్
4. దేశంలో రీ ఇన్సూరెన్స్ శాఖను స్థాపించడానికి దోహా ఇన్సూరెన్స్ గ్రూప్‌కు ఏ దేశ రెగ్యులేటరీ అథారిటీ అనుమతిని మంజూరు చేసింది?
1) ఆర్బీఐ (ఇండియా)
2) ఖతార్ సెంట్రల్ బ్యాంక్
3) దుబాయ్ ఫైనాన్షియల్ మార్కెట్
4) సెక్యూరిటీస్ అండ్ ఎక్స్చేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా
5. పాకిస్థాన్ న్యూక్లియర్ రెగ్యులేటరీ అథారిటీ చష్మా న్యూక్లియర్ పవర్ ప్లాంట్ యూనిట్ 5 నిర్మించడానికి లైసెన్స్ జారీ చేసింది. ఇది అణుశక్తి ద్వారా విద్యుత్తును ఉత్పత్తి చేసే అతిపెద్ద ప్లాంట్. చష్మా న్యూక్లియర్ పవర్ ప్లాంట్ యూనిట్ సామర్థ్యం ఎంత?
1) 1000 మెగావాట్లు
2) 1200 మెగావాట్లు
3) 1500 మెగావాట్లు
4) 500 మెగావాట్లు
6. తమ తొలి సీనియర్ నేషనల్ పురుషుల హ్యాండ్‌బాల్ చాంపియన్‌షిప్ టైటిల్‌ను గెలుచుకోవడానికి కేరళ ఏ జట్టును ఓడించింది?
1) చండీగఢ్
2) ఇండియన్ రైల్వేస్
3) సర్వీసెస్ 4) హర్యానా
7. రూ.1,990 కోట్ల విలువైన డీఆర్‌డీవో నిర్మిత ఎయిర్ ఇండిపెండెంట్ ప్రొపల్షన్ సిస్టమ్ కోసం రక్షణ మంత్రిత్వ శాఖ ఏ కంపెనీతో ఒప్పందం కుదుర్చుకుంది?
1) మజ్‌గావ్ డాక్ షిప్ బిల్డర్స్
2) హిందుస్థాన్ షిప్‌యార్డ్
3) ఏబీజీ షిప్‌యార్డ్
4) గార్డెన్ రీచ్ షిప్ బిల్డర్స్ అండ్ ఇంజినీర్స్
8. ఇటీవల ఏ సంస్థ నొప్పి లేకుండా, సూది రహిత షాక్ సిరంజీలను అభివృద్ధి చేసింది?
1) ఐఐటీ మద్రాస్
2) ఐఐటీ బాంబే
3) ఐఐటీ గువాహటి
4) ఐఐటీ కాన్పూర్
9. ఇటీవల ఆర్థిక మంత్రిత్వ శాఖ ఎన్ని దేశాల నుంచి వస్తున్న డిజిటల్ ఆఫ్ సెట్ ప్రింటింగ్ ప్లేట్‌లపై కచ్చితమైన యాంటీ డంపింగ్ డ్యూటీని విధించింది?
1) 3 2) 4 3) 5 4) 6
10. స్పేస్ డాకింగ్ మిషన్‌ను ఏ అంతరిక్ష సంస్థ విజయవంతంగా ప్రారంభించింది?
1) నాసా 2) ఇస్రో
3) సీఎన్ఎస్ఏ 4) ఈఎస్ఏ
11. వివాద్ సే విశ్వాస్ పథకం కాలక్రమం ఎంతవరకు పొడిగించారు?
1) 2025, జూలై 31
2) 2025, మార్చి 31
3) 2025, జనవరి 31
4) 2025, డిసెంబర్ 31
12. ఇటీవల మోటార్ సైకిల్ డ్రాగ్ రేసింగ్‌లో 15వ జాతీయ టైటిల్‌ను గెలుచుకొని చరిత్ర సృష్టించినవారు?
1) సారికా మెహత
2) శంకర్ శరత్‌కుమార్
3) ఐశ్వర్య పిస్సె
4) హేమంత్ ముద్దప్ప
13. భారత్ ఇప్పుడు 700 బిలియన్ యూఎస్ డాలర్లకు పైగా పెరిగిన విదేశీ మారక నిల్వలతో ప్రపంచంలో ఎన్నో స్థానంలో ఉంది?
1) 2 2) 3 3) 4 4) 5
14. ప్రపంచంలోని అత్యంత వేగవంతమైన రైలు నమూనాను ఏ దేశం ప్రవేశపెట్టింది?
1) బ్రెజిల్ 2) చైనా
3) జపాన్ 4) రష్యా
15. ప్రపంచ శాంతి దినోత్సవం ఏటా ఏ రోజున జరుపుకొంటారు?
1) డిసెంబర్ 31 2) జనవరి 1
3) జనవరి 2 4) జనవరి 3

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1.1 | 2.4 | 3.3 | 4. 2 |
| 5.2 | 6.1 | 7.1 | 8.2 |
| 9.3 | 10.2 | 11.3 | 12.4 |
| 13.3 | 14.2 | 15.2 | |

1. సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ డైరెక్టర్ జనరల్‌గా ఎవరు బాధ్యతలు స్వీకరించారు?
1) విటుల్ కుమార్ 2) బిపిన్ కుమార్
3) కమలేశ్ యాదవ్ 4) సురేశ్ ప్రసాద్
2. టెస్టుల్లో అత్యంత వేగంగా 200 వికెట్లు తీసిన భారత ఆటగాడు ఎవరు?
1) రవిచంద్రన్ అశ్విన్
2) రవీంద్ర జడేజా
3) అర్షదీప్ సింగ్
4) జస్ప్రీత్ బుమ్రా
3. ఆర్బీఐ ఏప్రిల్ 1 నాటికి దేనికోసం లుక్ అప్ సదుపాయాన్ని ప్రతిపాదించింది?
ఎ. NEFT బి. RTGS సి. IMPS
1) ఎ, బి 2) బి, సి
3) బి 4) సి
4. 2024, అక్టోబర్‌లో భారత సేవల పరిశ్రమ నుంచి నెలవారీ ఎగుమతులు ఆల్‌టైం ఎంత గరిష్ఠ స్థాయికి చేరుకున్నాయి?
1) 31.62 బిలియన్ డాలర్లు
2) 32.84 బిలియన్ డాలర్లు
3) 33.17 బిలియన్ డాలర్లు
4) 34.31 బిలియన్ డాలర్లు
5. SVAMITVA పథకం కింద పీఎం మోదీ 2024, డిసెంబర్‌లో ఎన్ని ప్రాపర్టీ కార్డులను జారీ చేశారు?
1) రూ.10 లక్షలు 2) రూ.20 లక్షలు
3) రూ.30 లక్షలు 4) రూ.50 లక్షలు
6. ఐసీఎంఆర్ ఎన్ఐఎన్ నూతన డైరెక్టర్‌గా ఎవరు నియమితులయ్యారు?
1) భారతి కులకర్ణి
2) భువనేశ్ కుమార్
3) పరమేశ్ శివమణి
4) అమృత్ మోహన్ ప్రసాద్
7. తడోబా-అంధారి టైగర్ రిజర్వ్ ఏ రాష్ట్రంలో ఉంది?
1) ఒడిశా 2) మహారాష్ట్ర
3) కర్ణాటక 4) అసోం
8. యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా నూతన సీఈవోగా ఎవరు నియమితులయ్యారు?
1) ఆర్తి సార్టిన్ 2) కవిత సహియ
3) భువనేశ్ కుమార్
4) మనోజ్ సిన్హా
9. న్యూయార్క్‌లో జరిగిన మహిళల ప్రపంచ బ్లిట్జ్ టైటిల్‌ను ఎవరు గెలుచుకున్నారు?
1) జు వెన్‌జున్ 2) ఆర్ వైశాలి
3) కోనేరు హంపి 4) లీ టింగ్జీ
10. పురుషుల ప్రపంచ బ్లిట్జ్ టైటిల్‌ను మాగ్నస్ కార్లసన్‌తో పంచుకున్న నెపోమ్నియాచ్చి ఏ దేశానికి చెందినవారు?
1) జపాన్ 2) చైనా
3) రష్యా 4) యూఎస్
11. మహాభారతంలో పర్యావరణ పరిజ్ఞానాన్ని ప్రదర్శించేందుకు గార్డెన్‌ను ఏ రాష్ట్ర అటవీ శాఖ అభివృద్ధి చేసింది?
1) హర్యానా 2) మహారాష్ట్ర
3) ఉత్తరాఖండ్ 4) ఉత్తరప్రదేశ్
12. భారతదేశంతో పాటు ఏ పొరుగు దేశంలో లోసర్ పండుగను ప్రధానంగా నూతన సంవత్సరంగా జరుపుకొంటారు?
1) బంగ్లాదేశ్ 2) శ్రీలంక
3) నేపాల్ 4) మయన్మార్

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1. 1 | 2. 4 | 3. 1 | 4. 4 |
| 5. 4 | 6. 1 | 7. 2 | 8. 3 |
| 9. 1 | 10. 3 | 11. 3 | 12. 3 |

1. దేశంలో మొదటి గాజు వంతెన ఏ రాష్ట్రంలో ప్రారంభించారు?
1) కేరళ 2) తమిళనాడు
3) కర్ణాటక 4) గోవా
2. న్యూఢిల్లీ ప్రభుత్వం ప్రారంభించిన పూజారి గ్రంథి పథకం కింద ప్రతి నెలా అర్చకులకు ఎంత డబ్బు ఇచ్చారు?
1) రూ.15,000 2) రూ.18,000
3) రూ.12,000 4) రూ.20,000
3. పీఎం ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్ ఏ సంవత్సరంలో ప్రారంభించారు?
1) 2019 2) 2021
3) 2022 4) 2023
4. కింగ్స్ కప్ ఇంటర్నేషనల్ బ్యాడ్మింటన్ ఓపెన్ 2024లో భారత ఆటగాడు లక్ష్య సేన్ ఏ పతకాన్ని గెలుచుకున్నాడు?
1) బంగారు 2) రజతం
3) కాంస్యం 4) నాలుగో స్థానం
5. స్పేడెక్స్ మిషన్‌లో ఏ ప్రయోగ వాహనంతో సంబంధం కలిగి ఉంది?
1) పీఎస్ఎల్వీ సీ-60
2) జీఎస్ఎల్వీ ఎంకే-3
3) ఏఎస్ఎల్వీ 4) ఎస్ఎల్వీ-3
6. ప్రపంచంలో అత్యంత వేగవంతమైన రైలు సీఆర్ 450 నమూనాను విడుదల చేసిన దేశం ఏది?
1) జపాన్ 2) దక్షిణకొరియా
3) చైనా 4) రష్యా
7. 2025, జనవరి 1న ఇండియన్ ఎయిర్ ఫోర్స్ వెస్టర్న్ ఎయిర్ కమాండ్‌ను ఎవరు తీసుకున్నారు?
1) జితేంద్ర మిశ్రా
2) పంక్ మోహన్ సిన్హా
3) అరుణ్‌కుమార్ మిశ్రా
4) వీ రామసుబ్రమణ్యం
8. వాతావరణ ఆధారిత పంటల బీమా పథకమైన ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను ఏ సంవత్సరం వరకు పొడిగించేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది?
1) 2027-28 2) 2029-30
3) 2026-27 4) 2025-26
9. కింది వారిలో ఎవరు మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న అవార్డు (2024) అందుకోలేదు?
1) మను భాకర్ 2) డి. గుకేశ్
3) జివాంజి దీప్తి
4) ప్రవీణ్ కుమార్
10. రాజేంద్ర ఆర్లేకర్ కేరళకు ఎన్నో గవర్నర్‌గా ప్రమాణ స్వీకారం చేశారు?
1) 19 2) 21 3) 22 4) 23
11. కళలో చేసిన కృషికి టీఎం కృష్ణ పారి అవార్డుకు ప్రారంభ గ్రహీత అయినవారు ఎవరు?
1) లబాని జంగి 2) అనిత డోంగ్రే
3) గీతాంజలి శ్రీ 4) శకుంతల
12. కోల్‌కతాలోని బోస్ ఇన్‌స్టిట్యూట్‌తో పాటు లక్ష్య క్యాన్సర్ చికిత్స కోసం ఇంజెక్ట్ చేయగల హైడ్రోజెల్‌ను ఏ సంస్థ పరిశోధకులు అభివృద్ధి చేశారు?
1) ఐఐటీ మద్రాస్ 2) ఐఐటీ ఢిల్లీ
3) ఐఐటీ కాన్పూర్
4) ఐఐటీ గువాహటి
13. యునెస్కో అసంగత సాంస్కృతిక వారసత్వ జాబితాలో కుంభమేళా ఏ సంవత్సరంలో పొందుపరచబడింది?
1) 2016 2) 2017
3) 2021 4) 2023
14. ఆర్బీఐ నివేదిక ప్రకారం ఆర్థిక సంవత్సరం 25లో భారతదేశానికి అంచనా వేసిన జీడీపీ వృద్ధి రేటు ఎంత?
1) 5.8 శాతం 2) 6.0 శాతం
3) 6.6 శాతం 4) 7.5 శాతం
15. బంధన్ బ్యాంక్ నాన్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ ఎవరు తిరిగి నియమితులయ్యారు?
1) అరుంధతి భట్టాచార్య
2) అనుప్ కుమార్ సిన్హా
3) రాకేశ్ శర్మ 4) చందా కొచ్చర్

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1.2 | 2.2 | 3. 2 | 4.3 |
| 5.1 | 6.3 | 7.1 | 8.4 |
| 9.3 | 10.4 | 11.1 | 12.4 |
| 13.2 | 14.3 | 15.2 | |

1. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ నూతన డైరెక్టర్ జనరల్‌గా ఎవరు నియమితులయ్యారు?
1) ఫయాజ్ అహ్మద్ కిద్వాయ్
2) రామ్ మనోహర్‌రావు అమరస్
3) అలోక్ అగర్వాల్
4) రజత్ వర్మ
2. 2025, జనవరిలో మైక్రోఫైనాన్స్ కంపెనీ వీఎఫ్ఎస్ క్యాపిటల్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లైసెన్స్ కోసం దరఖాస్తును దాఖలు చేసింది. ఎస్ఎఫ్‌బీఎస్‌కు కనీస పెయిడ్ అప్ ఓటింగ్ క్యాపిటల్ లేదా నికర విలువ ఎంత?
1) రూ.100 కోట్లు
2) రూ.150 కోట్లు
3) రూ.200 కోట్లు
4) రూ.300 కోట్లు
3. ప్రపంచంలో మొదటి ఇంధన అక్షరాస్యత నగరంగా అవతరించే లక్ష్యంతో క్లైమేట్ మిషన్‌ను ప్రారంభించిన నగరం ఏది?
1) కొచ్చి 2) అమృత్‌సర్
3) అహ్మదాబాద్ 4) ఇండోర్

**సమాధానాలు**

| | | |
|---|---|---|
| 1. 1 | 2. 3 | 3. 4 |

**సత్యనారాయణ**
టాపర్స్ ఇన్‌స్టిట్యూట్,
దిల్‌సుఖ్‌నగర్,
హైదరాబాద్
9652578639

